లక్నవరాన్ని మరింత అభివృద్ధి చేస్తా

గోదావరి జలాలు మళ్లించి ఏటా రెండు పంటలకు కృషి ■ మంత్రి సీతక్క

వేలాడే వంతెనపై మంత్రి సీతక్క

గోవిందరావుపేట, ఏప్రిల్ 26: లక్నవరం సరస్సును మరింత అభివృద్ధి చేస్తానని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మండలంలోని లక్నవరం సరస్సును శుక్రవారం ఆమె సందర్శించారు. వేలాడే వంతెనలపై నడుస్తూ పెద్ద బోటులో ప్రయాణించి లక్నవరం అందాలను తిలకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్నవరం సరస్సులోకి రామప్ప ద్వారా గోదావరి జలాలు మళ్లించి ఏటా రెండు పంటలు పండేలా కృషి చేస్తానన్నారు. పర్యాటక ప్రాంతంగా ములుగు జిల్లా ఎంతో అభివృద్ధి చెందిందని, అందులో భాగంగా లక్నవరాన్ని మరింత తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో గండ్ర పూజలు

ఆలయంలో పూజలు చేస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డి

చిట్యాల(మొగుళ్లపల్లి), ఏప్రిల్ 26: మొగుళ్లపల్లి మండలం పాత ఇసిపేటలో ముదిరాజ్‌ల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన, పిడిసిల్లలో దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన శుక్రవారం కనులపండువగా జరిగింది. మాజీ ఎమ్మె ల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై పూజలు చేశారు. అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఇసిపేటలో ఆలయ నిర్మాణానికి 5గుంటల భూమి, రూ.5లక్షల నిధులు మంజూరు చేసినందుకు మాజీ ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ, ముదిరాజ్‌లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జడ్పీటీసీ జోరుక సదయ్య, చిట్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొడారి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజు ప్రశాంతంగా ఓపెన్ పరీక్షలు

కృష్ణకాలనీ, ఏప్రిల్ 26: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రెండోరోజు శుక్రవారం ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ ఇంగ్లిష్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి రామ్‌కుమార్, జిల్లా పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ టెన్త్‌లో మొత్తం 247 మంది దరఖాస్తు చేసుకోగా 215మంది హాజరయ్యారని, ఓపెన్ ఇంటర్మీడియట్‌లో 370మంది దరఖాస్తు చేసుకోగా 324మంది హాజరైనట్లు తెలిపారు. రెండోరోజు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం మూడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. సీనియర్ అసిస్టెంట్ గౌసుద్దీన్, పరీక్షల సహాయకుడు కుసుమ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

ఇద్దరు రైస్ మిల్లర్లపై కేసులు

చిట్యాల (మొగుళ్లపల్లి)/కాటారం, ఏప్రిల్ 26 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇద్దరు రైస్ మిల్లర్లపై శుక్రవారం కేసులు నమోదయ్యాయి. 2022-23 వానకాలం, యాసంగిల్లో కొనుగోలు కేంద్రాల నుంచి 2,302 టన్నుల ధాన్యాన్ని మొగుళ్లపల్లి మండలం శ్రీ సువర్ణలక్ష్మి శ్రీనివాస ట్రేడర్స్ మిల్లుకు పంపగా, 1,752 టన్నులకు మిల్లుపట్టి 1,174 టన్నుల బియ్యాన్ని సరఫరా చేశారని, వానకాలానికి 549 టన్నుల బియ్యాన్ని సరఫరా చేయాల్సి ఉండగా, సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు తనిఖీలు చేపట్టగా 549టన్నులు సకాలంలో మిల్లు పట్టి అందించలేదని తెలిపారు. దీంతో ప్రభుత్వానికి రూ.1.66కోట్ల నష్టం వచ్చినట్లు పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రాఘవేందర్ ఫిర్యాదు మేరకు యజమాని విజయభాస్కర్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్సై అశోక్ వివరించారు. 2022-23 సంవత్సరం వానకాలం, యాసంగికి సంబంధించి కాటారం మండలం దామెరకుంటకు చెందిన రుద్ర రైస్‌మిల్లుకు కొనుగోలు సెంటర్ నుంచి వానకాలంలో 3,465 టన్నుల ధాన్యం పంపగా, 2,990 టన్నులు మిల్లు పట్టి 2,322 టన్నుల బియ్యాన్ని సరఫరా చేయగా, వానకాలానికి 474 టన్నుల బియ్యం ఇంకా సరఫరా చేయాల్సి ఉందని పేర్కొన్నారు. యాసంగికిగాను 934 టన్నుల ధాన్యం సరఫరా చేయగా, అందుకు ఎలాంటి బియ్యం తిరిగి సరఫరా చేయలేదని తెలిపారు. దీంతో రుద్రా రైస్ మిల్లులో (3ఆర్ఎస్ ఫుడ్ ప్రొడక్ట్స్) తనిఖీలు చేయగా, అక్కడ ధాన్యం నిల్వలు లేవని గుర్తించారు. దీంతో మొత్తం 1,409 టన్నుల ప్రభుత్వ ధాన్యాన్ని సకాలంలో మిల్లు పట్టి ప్రభుత్వానికి బియ్యం తిరిగి ఇవ్వనందున ప్రభుత్వానికి రూ.4కోట్ల నష్టం కలిగిందని తెలిపారు. పౌర సరఫరాల శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు మిల్లు యజమాని సీహెచ్ రవికాంత్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం ఎస్సై అభినవ్ తెలిపారు.

పిల్లలపై నిఘా పెట్టాలి : ఎస్సై సాంబమూర్తి

గణపురం, ఏప్రిల్ 26: తల్లిదండ్రులు పిల్లలపై నిఘా పెట్టాలని ఎస్సై మచ్చ సాంబమూర్తి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని గణపసముద్రం లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి అవగాహన కల్పించారు. పిల్లలతో స్నేహంగా ఉంటూ, చెడు మార్గం పట్టకుండా నిఘా ఉంచాలని సూచించారు. మైనర్లకు బైక్‌లు ఇస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆలయం ఎదుట వేసిన పందిరి

నేటి నుంచి భీరమయ్య జాతర

వాజేడు, ఏప్రిల్ 26 : మండలంలోని టేకులగూడెం గ్రామ పంచాయతీలో భీరమయ్య (భీష్మ శంకరుడు) జాతర ఈనెల 27వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన లొట్టపిట్టగండి వద్ద ఎన్‌హెచ్-163కు కిలోమీటర్ దూరంలో గుట్టపై ఈ జాతర 29వ తేదీ వరకు కొనసాగనుంది. ఈమేరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ములుగు జిల్లాతోపాటు కరీంనగర్, వరంగల్, పక్కరాష్ట్రాలైన చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు. మేడారం జాతర తర్వాత అంతటి ప్రసిద్ధి చెందిన ఈ జాతరకు దాదాపు 30వేలమంది కిపైగా రానున్నట్లు అంచనా. ఏటా శ్రీరామనవమి తర్వాత మొదటి ఆదివారం ఈ జాతరను టేకులగూడెం గ్రామానికి చెందిన పూజారులు నిర్వహిస్తారు. కడెకల్ నుంచి లక్ష్మీదేవర, పెద్దగంగారం నుంచి సారలమ్మ దేవర సాయంత్రం 5గంటల వరకు లొట్టపిట్టగండికి చేరుకోవడంతో జాతర ప్రారంభమవుతుంది. రాత్రి 8గంటల నుంచి చుట్టుపక్కల గ్రామాల భక్తులు వచ్చి నృత్యాలు, డాన్స్‌తోపాటు కోలాటాలు, దేవరల సంబురాలు తెల్లవారుజాము వరకు నిర్వహిస్తారు. ఆదివారం తెల్లవారుజామున గోదావరి నది నుంచి లక్ష్మీదేవరతో కలిసి భక్తులు పవిత్ర శుద్ధజలాలను తీసుకొచ్చి స్వామివారి రాతి విగ్రహాన్ని శుద్ధిచేయడంతో జాతర ప్రారంభమవుతుంది. ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి కోర్కెలు తీర్చే భీరమయ్యకు మొక్కులు చెల్లిస్తారు. సోమవారం భక్తులు తిరుగు పయాణం కావడంతో జాతర ముగుస్తుంది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
బిజినెస్ ఆఫర్

★స్త్రీ/పు అవకాశం తక్కువ పెట్టుబడితో 25 రకాల వెజ్-నాన్ వెజ్ పచ్చళ్ళు షాపుని మీ ఏరియాలో స్థాపించి నెలకు 30 వేలు ఆపైన ఆదాయం పొందండి. సెల్: 8143909459.
NTW-323248

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

ఉపాధి కూలీలు వచ్చేలా చూడాలి

- అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల్లో వేగం పెంచాలి
- తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి
- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా

సమావేశంలో మాట్లాడుతున్న భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా

కృష్ణ కాలనీ, ఏప్రిల్ 26: ఉపాధి హామీ పనులకు కూలీలు పెద్ద సంఖ్యలో వచ్చేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. ఉపాధి హామీ పథకం పనులకు పెద్ద సంఖ్యలో కూలీలను తరలించడం, తాగునీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు, గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనులు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో శుక్రవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ హాల్‌లో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో అర్హులందరికీ జాబ్‌కార్డులు జారీ చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. తక్కువ మంది కూలీలు వస్తున్న గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. ఒక్కో గ్రామ పంచాయతీ పరిధిలో 200 మందికి తగ్గకుండా కూలీలు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి దృష్ట్యా ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాల్లో నీడ కోసం షేడ్ నెట్లు, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల్లో మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పక్కా ప్రణాళికబద్ధంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలన్నారు. మే 15వ తేదీలోగా చేపట్టిన మేజర్ పనులను పూర్తి చేసి పాఠశాలలు పునఃప్రారంభం నాటికి మిగతావి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 271 పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టాల్సి ఉండగా, 209 పాఠశాలకు ఇంజినీరింగ్ అధికారులు అందజేసిన ప్రతిపాదనల మేరకు పరిపాలనా అనుమతులు జారీచేశామని, ఇప్పటికే అంచనాల్లో 25శాతం నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. సోమవారం నుంచి పనులను ఆకస్మిక తనిఖీ చేయనున్నట్లు చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల్లోని గ్రామ సమాఖ్యలు పనుల్లో నాణ్యత పరిశీలించాలని, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు చేపట్టిన పనులను గుర్తుచేశారు. తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. అవసరమైతే వ్యవసాయ, ప్రైవేట్ బోర్ల నుంచి తాగునీరు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. తొలుత ఇటీవల గణపురం మండలం కర్కపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పల్లెబోయిన శ్రావణి మృతికి నివాళులు అర్పించారు. ఉద్యోగులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీపీఓ నారాయణరావు, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, డీఆర్డీఓ నరేశ్, గ్రిడ్ ఈఈ మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

రూ.31,64,280 నగదు సీజ్ చేశాం

కృష్ణ కాలనీ : ఎన్నికల కోడ్ అమలులో భాగంగా భూపాలపల్లి జిల్లాలో ఇప్పటివరకు రూ.31,64,280 సీజ్ చేసినట్లు కలెక్టర్ భవేశ్‌మిశ్రా తెలిపారు. శుక్రవారం వరంగల్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ పరిధిలోని కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు ఎస్పీలు, సహాయక రిటర్నింగ్ అధికారులతో ఎన్నికల సాధారణ పరిశీలకులు సంగీత రణ్‌వీర్‌చంద్, వ్యయ పరిశీలకులు ధీరజ్ రంగ, పోలీస్ పరిశీలకులతో సమీక్ష నిర్వహించారు. పాల్గొన్న భూపాలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో 317 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అందులో క్రిటికల్‌వి 61 ఉన్నట్లు తెలిపారు. 206 కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ నిర్వహిస్తున్నామని, మిగతా పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. హోమ్ ఓటింగ్‌కు 85మంది దరఖాస్తు చేసుకున్నారని, వారిని మూడు రూట్లుగా విభజించి, మూడు టీంలను ఏర్పాటు చేశామన్నారు. 3 ఎస్ఎస్‌టీ టీమ్‌లు, 3 ఎఫ్ఎస్‌టీ టీమ్‌లు, 2 వీఎస్‌టీ టీమ్‌లు ఏర్పాటు ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. సీజ్ చేసిన నగదుకు ఆధారాలు చూపితే విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఓటర్లలో 18-19 సంవత్సరాల వయస్సు ఉన్నవారు 7,898 మంది, 80 ఏండ్లపైబడిన వారు 4,733, దివ్యాంగులు 4,923 మంది ఉన్నట్లు వివరించారు. 32మంది సెక్టార్ అధికారులు, విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. 179 లొకేషన్స్‌గా విభజించామని, సమస్యాత్మకంగా పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు చర్య లు తీసుకున్నట్లు తెలిపారు. ఎస్పీ కిరణ్‌ఖరే, అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌డీఓ నరేశ్‌కుమార్, డీపీఆర్ఓ శ్రీనివాస్, ఆర్డీఓ మంగీలాల్ పాల్గొన్నారు.

తాగునీటిని ప్రణాళికాబద్ధంగా అందించాలి

రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రత్యేక కమిషనర్ షఫీఉల్లా

సమావేశంలో మాట్లాడుతున్న షఫీఉల్లా

ములుగు రూరల్, ఏప్రిల్ 26: గ్రామాల్లో ప్రజలకు ప్రణాళికబద్ధంగా తాగునీటిని అందించాలని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రత్యేక కమిషనర్ బి.షఫీ ఉల్లా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పీ శ్రీజ, డీఆర్డీఏ శ్రీనివాస్‌కుమార్‌తో కలిసి గ్రామాల్లో తాగునీటి సరఫరా, నర్సరీల నిర్వహణ, ఉపాధిహామీ పథకంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని, నర్సరీలోని మొక్కలకు సకాలంలో నీరు అందించాలన్నారు. గ్రామాల్లోని ప్రత్యేక అధికారులు నర్సరీల పెంపకంపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. స్వచ్ఛభారత్ మిషన్‌లో అన్ని గ్రామాలు క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలని, టాయిలెట్స్ కమ్యూనిటీ సోప్ పిట్స్ ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లోని వ్యర్థాలను గ్రామపంచాయతీ ట్రాక్టర్ల ద్వారా సేకరించి సెగ్రిగేషన్ షెడ్స్‌లో జమ చేయాలన్నారు. ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేయాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించకపోతే పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఎంపీడీవోలు ఉపాధి హామీ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామస్థాయి సిబ్బందితో సమీక్షలు నిర్వహించాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో ప్రతి గ్రామం నుంచి రోజువారీగా 150 మంది కూలీలు పాల్గొనేలా చూడాలని, వారికి రూ.250కూలీ వచ్చేలా చూడాలని, పని ప్రదేశాల్లో తప్పనిసరిగా షేడ్ నెట్స్, తాగునీరు, మెడికల్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండాలన్నారు. ఈజీఎస్ ఏపీడీ వెంకటనారాయణ, మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, గ్రామాల ప్రత్యేక అధికారులు, డీఆర్‌డీఏ సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి సేవిస్తున్న ఆరుగురి అరెస్ట్

వాజేడు, ఏప్రిల్ 26 : గంజాయి సేవిస్తున్న ఆరుగురిని శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఎస్సై చావళ్ల వెంకటేశ్వరరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని గుమ్మడిదొడ్డి గ్రామ శివారు శ్మశాన వాటిక వద్ద ఉన్న సెగ్రిగేషన్ షెడ్డు వద్ద గంజాయి సేవిస్తున్నారనే సమాచారంతో పోలీసులు చేరుకున్నట్లు పేర్కొన్నారు. గమనించిన ఆరుగురు పారిపోతుండగా పోలీసులు వెంబడించి పట్టుకున్నట్లు తెలిపారు. వారిలో ఇప్పగూడెం, గుమ్మడిదొడ్డి, మొరుమురుకాలనీకి ముగ్గురు మైనర్లు ఉన్నట్లు తెలిపారు. వారి నుంచి రూ.25వేల విలువైన కేజీ గంజాయితోపాటు రూ.30వేలు విలువైన సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

29న మల్లూరు బ్రహ్మోత్సవాల వేలం పాటలు

మంగపేట, ఏప్రిల్ 26 : మే 19 నుంచి 28 వరకు జరిగే మల్లూరు శ్రీల క్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు జరగనున్నందున గుట్టపై మే 5 నుంచి జూన్ 4 వరకు ఈనెల 29న ఉదయం 11గంటల నుంచి ఆలయ ప్రాంగణంలో వేలం నిర్వహించనున్నట్లు ఈవో సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. వేలంలో పాల్గొనే వారు నిబంధనల ప్రకారం ధరావతు చెల్లించాలని సూచించారు.

మతోన్మాద బీజేపీని ఎన్నికల్లో ఓడించాలి

కృష్ణకాలనీ, ఏప్రిల్ 26: పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బంధు సాయిలు అన్నారు. శుక్రవారం శ్రామిక భవన్‌లో పార్టీ శాఖల కార్యదర్శులతో విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ఈడీ, ఐటీ, సీబీఐలతో ప్రతిపక్ష నాయకులను లొంగతీసుకోవడం, లేకుంటే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని మోదీ అమలు చేయలేదన్నారు. సీపీఎం నాయకులు వెలిశెట్టి రాజయ్య, ఆకుదారి రమేశ్, మేకల మహేందర్, శేఖర్, శ్రీధర్, లక్ష్మక్క, రజనీ, గోవర్ధన్, కోసరి రమేశ్, నరేశ్ పాల్గొన్నారు.



వాటర్ కూలర్‌ను ప్రారంభించిన జడ్జిలు చంద్రకళ, రామ్మోహన్‌రెడ్డి

కోర్టు ఆవరణలో వాటర్ కూలర్ ప్రారంభం

ములుగు రూరల్, ఏప్రిల్ 26: జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ కూలర్‌ను శుక్రవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్రకళ, జడ్జి రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కక్షిదారులు, కోర్టు సిబ్బంది, న్యాయవాదులకు తాగునీటి కోసం 120 లీటర్ల కూలింగ్ వాటర్ ట్యాంకును కాకులమర్రి విజయ రామారావు జ్ఞాపకార్థం అందించిన కుమారుడు లక్ష్మణ్‌రావుకు బార్ అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలిపారు. లాయర్లు కన్నోజు సునీల్‌కుమార్, సారంగపాణి, వెంకటేశ్వర్‌రావు, మేకల మహేందర్, స్వామిదాస్, రాజ్‌కుమార్, రాజేందర్, మానస, సుస్మిత, ప్రతాప్, సంజీవ, రవిప్రసాద్, చిరంజీవి పాల్గొన్నారు.

విద్యార్థినులను సన్మానిస్తున్న మైనార్టీ నాయకులు

ఇంటర్‌లో ర్యాంకర్లకు సత్కారం

కాటారం, ఏప్రిల్ 26: ఇంటర్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన కాటారం మండలానికి చెందిన ముగ్గురు ముస్లిం విద్యార్థినులను శుక్రవారం మసీదువాడలో మైనార్టీ నాయకులు శాలువాలతో సత్కరించారు. మండలకేంద్రానికి చెందిన హీనా సీఈసీలో 986 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, అబిద తంజీద్ మొదటి సంవత్సరంలో 466 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, సానియా బైపీసీలో 980 మార్కులు సాధించారు. మర్రిపల్లికి చెందిన అహ్మద్‌బేగ్ కుమారుడు ఇఖ్రాన్ ఎంపీసీలో 944, చింతకానికి చెందిన ఎండీ కలీం కూతురు మైమున్ ఎంపీసీలో 937, మహాముత్తారం మండలం మాదారానికి చెందిన ఇంతియాజ్ అలీ కూతురు హజీర మహీన్ బైపీసీలో 926, గారెపల్లికి చెందిన అబ్బాస్ కుమార్తె అబిదా సీఈసీలో 932, ఇలియాజ్ కుమార్తె షాపియా ఎంపీసీలో 912, గారెపల్లికి చెందిన షేక్ బాజీ కూతురు మహబూబ్ బీ బైపీసీలో 908 మార్కులు సాధించినట్లు వివరించారు. ముస్లిం మత పెద్దలు, గారెపల్లి మసీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ అమీర్ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. మహ్మద్ గౌసుద్దీన్, మీర్జా సిద్ధిక్ బేగ్, ఎండీ అన్వర్ హుస్సేన్, ఎండీ ఖలీల్, ఇస్మాయిల్, ఎండీ అబ్బాస్, రాహుఫ్ పాషా, ఎండీ నసీర్ జానీ, మొబీన్, బషీర్, సలీం, షేక్‌బాజీ, సర్ఫార్, అష్రాఫ్, సుభానీ, ఎండీ బాబర్, మంజూర్, ఇంతియాజుద్దీన్ పాల్గొన్నారు.

విద్యుత్ వైరు కొన్నవారి వివరాలు తీసుకోవాలి

డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి

కాటారం, ఏప్రిల్ 26: సబ్ డివిజన్‌లో వన్యప్రాణుల వేటగాళ్ల నియంత్రణకు డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి చర్యలు చేపట్టారు. మండల కేంద్రంలోని ఎలక్ట్రికల్, హార్డ్‌వేర్ దుకాణదారులను శుక్రవారం స్టేషన్‌కు పిలిచి పలు సూచనలు చేశారు. విద్యుత్ వైర్లు కొనుగోలు చేసేవారి వివరాలను ఇకనుంచి భద్రపరచాలని, వారి ఆధార్‌కార్డు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఎస్సై అభినవ్ ఉన్నారు.

ట్రాలీ ఆటో ఢీకొని వృద్ధుడి మృతి

కాటారం, ఏప్రిల్ 26: నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధుడిని ట్రాలీ ఆటో ఢీకొనగా అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మండలంలోని ధన్వాడ వద్ద జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఆత్కూరి మల్లయ్య(72) కిష్టంపేట వైపు నడుచుకుంటూ వెళ్తున్నాడు. ట్రాలీ ఆటో మల్లయ్యను ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడ్డ మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. వాహనంతో పాటు డ్రైవర్ పరారయ్యాడు. ఎస్సై అభినవ్ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం మహదేవపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య గతంలోనే మృతి చెందగా కుమారుడు, కుమార్తె ఉన్నారు.

పకడ్బందీగా పోస్టల్ బ్యాలెట్ల నిర్వహణ

ములుగు రూరల్, ఏప్రిల్ 26: లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఏటూరునాగారం ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సెక్టోరల్ అధికారులు, పోస్టల్ బ్యాలెట్ టీమ్స్‌కు పోస్టల్ బ్యాలెట్ (ఏవీఎస్సీ, ఏవీపీడీ, ఏవీసీఓ, ఏవీఈఎస్)పై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సీహెచ్ మహేందర్‌జీతో కలిసి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పీఓ మాట్లాడుతూ 85ఏళ్లు పైబడిన వయోవృద్ధులు, దివ్యాంగులు, ఎసెన్షియల్ సర్వీసెస్ ఓటర్లు, కొవిడ్ బాధితులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించిందని తెలిపారు. మే 3వ తేదీ నుంచి 8వ తేదీలోగా వారి ఓటు నమోదు చేస్తామని పేర్కొన్నారు. ఎసెన్షియల్ సర్వీసెస్ ఓటర్లు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ల ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని వివరించారు. ఫామ్-13A, 13B, 13Cలలో పోస్టల్ బ్యాలెట్ పేపర్ సీరియల్ నంబర్, అటెస్టెడ్ సంతకంతోపాటు వివరాలను సరైన విధంగా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. ప్రతి ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటి నుంచి ఓటు వేసే ప్రక్రియను వీడియో రికార్డింగ్ తప్పనిసరిగా చేయాలన్నారు. సంక్షేమ భవనంలో ఏర్పాటు చేయనున్న ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఆమె సందర్శించారు. ఆర్డీఓ సత్యపాల్‌రెడ్డి, తహసీల్దార్ విజయభాస్కర్, ఎలక్షన్ డీటీ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రా

కోదండరామాలయంలో ఎంపీ అభ్యర్థి పూజలు

ఆలయంలో పూజలు చేస్తున్న ఎంపీ అభ్యర్థి కవిత, లక్ష్మీనర్సింహారావు

మంగపేట, ఏప్రిల్ 26: మండలంలోని తిమ్మంపేట కోదండ రామాలయంలో శుక్రవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన జరగ్గా మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి కవిత, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గోవిందనాయక్ బృందం ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, మేడారం మాజీ డై